నూతన సంవత్సర శుభాకాంక్షలతో...

# నూతన సంవత్సర శుభాకాంక్షలతో...

**... బెంబి**

శోభనం గది లో ఓచెయ్యి పందిరి మంచంకి ఆన్చి, ఇంకోచేత్తో గులాపువ్వు పట్టుకొని మనసులో ‘కంగారు’ మొహంలో కనపడకుండా నిలబడున్నాడు శోభన్రావు.

కిర్రు మని తలుపు తెరుచుకుంటూంటే, పాలచెంబుతో లోపలికొచ్చి తలుపు మూసింది కాముడు/కామేశ్వరి. పాలచెంబు బల్లమీద పెట్టి శోభన్రావు కాళ్ళకి దండం పెడితే...

రెండు భుజాలూ పట్టుకొని లేపి, నో, నో... ఈరోజుల్లో కూడా ఏంటిది...? వైఫ్ అండ్ హజ్బెండ్ ఆర్ ఈక్వల్లోయ్...!

విష్ యూ హ్యాపీ మేరీడ్ లైఫ్ అండ్ హ్యాపీ న్యూ ఇయర్ టూ” అంటూ సినిమా హీరోలా డైలాగేసి కళ్ళెగరేశాడు శోభన్రావు.

అక్కడ రియాక్షన్ ఇంకోలా ఉంది.

కాముడు కళ్ళల్లోంచి ఆనంద భాష్పాలు జారుతూంటే... రెండు వేళ్ళూ నోట్లోపెట్టుకుని ‘కైఁ...య్...’మని ఈల మొదలెట్టింది.

ఒక్కసారిగా అదిరిపడ్డ శోభన్రావు, ఎగిరిపడి గోడకంటుకుపోయి ఏద్దొరికితే అది చెవుల్లో కుక్కేసుకుంటున్నాడు.

బయట్నుంచి జనాలు దబదబా తలుపులు బాదేస్తుంటే ఈలాపి కాముడే వెళ్ళి తలుపు తీసింది.

“ఏమయ్యిందే అమ్మాయ్” అని బామ్మ అడిగితే...

రెండుచేతులూ మెలితిప్పి కట్టికుని, కాలివేళ్ళతో నేలమీద రాస్తూ “బామ్మోయ్... మాఆయన భలే మంచాడే. అందుకే ఆనందంవేసి...!” అని మళ్ళా ఈల వెయ్యబోతుంటే చటుక్కున చెయ్యి పట్టేసుకుంది బామ్మ.

ఇంతలో రేగిపోయిన జుట్టు సద్దుకుంటూ లేచి, హి హి హి నవ్వి అటూ ఇటూ చూసి... పైకి చూసి... తలొంచుకుని గోడవైపు తిరిగి, వేల్తో ఏదో రాసినట్టు రాసి... ఓసారి వెనక్కి తిరిగి చూసి మళ్ళీ గోడవైపు తిరిగి దరువెయ్యడం మొదలెట్టాడు శోభన్రావ్.

“ఒసేయ్... అబ్బాయి భయపడ్డట్టున్నాడే... జాగ్రత్త. కాస్త చూసుకో...!” అని తలుపేసుకుని వెళ్లిపోయింది బామ్మ.

**‘కైఁ...య్...’** మని ఈల.

కొందరు చెవులకడ్డంగా ఫైళ్లు పెట్టుకున్నారు. కొందరు బల్లల కింద దూరి తప్పించుకునే ప్రయత్నం చేసారు.

‘కైఁ...య్..’ జోరు పెరిగింది

బల్లల మీద కాగితాలు ఫైళ్ళు ఎగిరిపోతున్నాయి.

‘కైఁ...య్..’ అలాగే ఉంది.

కొందరు  బీరువాల్లో దూరేరు. ఇంకొందరు లేపెట్రీల్లో దూరేరు.

'కైఁ...య్..' ఇంకా ఆగలేదు...

జుట్టు నిక్క బొడుచుకుంది శోభన్రావ్ కి.

రెండు అరచేతులతో రెండు చెవులు నొక్కిపట్టి మూసుకొని అతికష్టంమీద అక్కడకొచ్చేడు మేనేజర్ చెంగల్నాయుడు.

సునామీ వచ్చిన జపాన్ లా ఉన్న ఆఫీసు చూసి...

**"యామ్మో...** గట్టిగా అరిచాడు. అప్పుడాగింది 'కైఁ...య్..'

ఎవురీ పీడాకారమా...? ఈగోల యాంది... ఈరచ్చ యాందీ...?

నువ్వుండవయ్యా...!

యేమండీ... "కొంటె మొగుడు-కొక్కిరాయి పెళ్లాం" సీరియల్ చూస్తుంటే అందులో కన్నారావ్ లా మీకు కూడా చిన్నిల్లుందేమోని అనవసరంగా అనుమానించాను. నన్ను క్షమించండి...! మీరు క్షమించేదాకా నాకు మనశ్శాంతి లేదంతే... అంటూ రెండువేళ్లూ నోట్లో పెట్టుకోబోతుంటే, ఒక్కగెంతులో దూకి చెయ్యి పట్టేసుకున్నాడు శోభన్రావ్.

అట్నే బట్టు... అట్నే బట్టు.. యోయ్.. శోభన్రావా...!

ఈల్లేసి గోల సేసేదానికి ఇదేఁవన్నా ఆపీసా...? టూరింగ్ టాకీసా...?

మీరిద్దరూ ఇంటికా...డే కూసుని ఈలలేసుకుంటూ సచ్చేది. మేమీడ పన్జేసుకు సచ్చేది...!

పాఁ య్యా... పా...! అని గునిసేడు చెంగల్నాయుడు.

భూమి గుండ్రంగా తిరిగింది. కాలం గిర్రున తిరిగింది.

గడియారం పన్నెండు కొట్టింది.

కుఁయ్... కుఁయ్... మని ఈలేశాడు శోభన్రావు కొడుకు.

ఏమిటన్నట్టు చూశాడు శోభన్రావ్.

నాన్నోయ్... Happy New Year. అమ్మోయ్... నీకూ Happy New Yearrrrr... గట్టిగా అరిచి చెప్పాడు.

ఏఁవండీ... వీడు... వీడచ్చు నాపోలికేనండీ...!

కాముడుకి ఆనందమొచ్చింది. అప్రయత్నంగా రెండు వేళ్ళూ నోట్లోకెళ్ళాయి...

**కైఁ...**

తన చెవులోంచి చెవిటి మిషను తీసి జోబులో పెట్టుకుని, కాముడు చెవిలోంచి కూడా తీసేడు.

హుఁ...

Happy New Year

But No Ear... No Hear...